ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 09-11-2025 సంపుటి : 1 సంచిక :143 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.


ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో జీ-20 గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఫాదర్ ఆఫ్ డీఎన్‌ఏ జేమ్స్ డీ వాట్సాన్ కన్నుమూత..!

నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సాన్ (97) తుదిశ్వాస విడిచారు.

జీవం ఉనికికి కారణమైన డీఎన్‌ఏ నిర్మాణాన్ని ఆయనే కనుగొన్నారు.





నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సాన్ (97) తుదిశ్వాస విడిచారు. జీవం ఉనికికి కారణమైన మిగతా 2లో

## చంద్రబాబు ఆశ మాత్రం చావలేదు





- ఏపీ సీఎం చంద్రబాబుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.
- నిన్న బనకచర్ల, నేడు నల్లమల సాగర్.. పోలవరం లింక్ ప్రాజెక్టుకు అనుమతులు రాకున్నా.. చంద్రబాబు ఆశ మాత్రం చావలేదని అన్నారు. అనుసంధానంపై ఉన్న శ్రద్ధ.. పోలవరం పూర్తి చేయడంపై లేదని విమర్శించారు.
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై పెట్టడం లేదని మండిపడ్డారు. మిగతా 2లో

విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో రెండు రోజుల పాటు సదస్సు సాగనుందన్నారు.

ప్రజలకు అధునాతన అవసరాలు, అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందని తెలిపారు.

ప్రతి వ్యక్తి అకౌంటబిలిటీ పరిధిలోకి వచ్చి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వీఆర్వోల వరకూ బాధ్యతగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు.

ఈ విధానం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పుకొచ్చారు.

ఇప్పుడు జరుగుతున్న ఒప్పందాలకు, పెట్టుబడుల సదస్సుకు సంబంధం లేకుండా దేనికదే విడివిడిగా నడుస్తాయన్నారు.

పెట్టుబడుల సాధనలో మంత్రి నారా లోకేష్ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చే ప్రముఖులు, పెట్టుబడిదారులకు విశాఖ సదస్సు కొత్త అనుభూతినిస్తుందని తెలిపారు.

### అనుకున్న సమయానికే అమరావతికి

## క్వాంటమ్ కంప్యూటర్

**నిర్మాణాత్మకంగా పెట్టుబడుల సదస్సు**

**జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంది**

**ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తాం**

**ప్రజాదర్బార్‌లు నిర్వహించాల్సిందే..**

**ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోంది**



సమస్య ఎందుకు పరిష్కారం కావట్లేదో.. బాధితుడికి స్పష్టంగా అర్థమయ్యేలా తెలిపే విధానం తెస్తామన్నారు. కిందిస్థాయిలో ఉన్న అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. ముందు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాల్సి ఉందని.. దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు.

విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో రెండు రోజుల పాటు సదస్సు సాగనుందన్నారు. ప్రజలకు అధునాతన అవసరాలు, అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందని తెలిపారు. మిగతా 2లో

### నాపై తప్పుడు కేసులు పెట్టిన

## వాళ్లను వదిలిపెట్టను.

నాపై కావాలనే తప్పుడు ప్రచారం: విడదల రజిని

తనపై దుష్ప్రచారం చేస్తూ, తనకు సంబంధించిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ కూటమి నేతలపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావుని కలిసిన ఆమె.. తన అనుచరులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే తొలగించాలంటూ వినతి పత్రం అందజేశారు.

కొంతమంది టీడీపీ నాయకులు గాలి పోగేసి తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారు.



తనపై దుష్ప్రచారం చేస్తూ, తనకు సంబంధించిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ కూటమి నేతలపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావుని కలిసిన ఆమె.. తన అనుచరులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే తొలగించాలంటూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని మిగతా 2లో

### ప్రభుత్వ ఆస్పత్రులంటే

## ఇంత చులకన ఎందుకు?

**డ్రామాల మధ్య మీకు కనపడక పోవడం దారుణం.**

108, 104 పరిస్థితి ఘోరం..

ఇన్ని రకాలుగా ప్రభుత్వ వైద్య రంగం సర్వనాశనం

మేం తెచ్చిన కొత్త గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం

ఎందుకు ఇంత నిర్లక్ష్యం.. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతారా?



"చంద్రబాబు గారూ.. అసలు పరిపాలన అంటే మీకు తెలుసా? ప్రభుత్వ ఆస్పత్రులను మిగతా 2లో

### త్వరలో గుడికట్ల

## పూజారులకు గౌరవ వేతనం

**కూటమిలో బీసీలకు పెద్దపీట.**

టీడీపీతోనే కురబలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

త్వరలోనే గుడికట్ల పూజారులకు గౌరవ వేతనంగా అందజేయనున్నారని పేర్కొన్నారు.



టీడీపీతోనే కురబలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందని రాష్ట్ర బీసీ, మిగతా 2లో

## ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉంది





- లౌకికవాద పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. మిగతా 2లో

ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయం

ఈ ఎన్నిక రెఫరెండం కాదని అంగీకరించిన సీఎం

మాగంటి సునీతమ్మను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు

బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణ పునర్నిర్మాణం : కేటీఆర్

వెంగళరావునగర్‌లో అట్టహాసంగా రోడ్‌షో

'హైడ్రా దుర్మార్గాలకు అడ్డుకట్ట పడాలంటే కాంగ్రెస్‌ను పచ్చడి చేయాలి.

హస్తంపార్టీకి ఓటుతో బుద్ధి చెప్పి ఆరు గ్యారెంటీలపై మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించాలి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు

పదేండ్ల కేసీఆర్ పాలనలో కొనసాగిన వికాసానికి మద్దతిచ్చి, రెండేండ్ల రేవంత్ పాలనా విధ్వంసానికి చరమగీతం పాడాలని విజ్ఞప్తిచేశారు.

కారుకు ఓటేసి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు నడుచుకుంటూ వస్తాయని గుర్తుంచుకోవాలని సూచించారు.

### రేవంత్‌కు దమ్ముంటే పాలన

## చూపించి ఓట్లడగాలె

**హైదరాబాద్ రెండేండ్లలోనే బర్బాద్**

**వెంగళరావునగర్‌లో బీఆర్ఎస్ రోడ్‌షో**

**జూబ్లీహిల్స్‌లో కారుకు, బుల్డోజర్‌కే పోటీ**

**కాంగ్రెస్‌ను పచ్చడి చేస్తేనే హైడ్రాకు అడ్డుకట్ట**



కేసీఆర్ పదేండ్ల పాలనలోనే హైదరాబాద్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమాన్ని కేసీఆర్ పరుగులు పెట్టించారని గుర్తుచేశారు. 'పెద్దోళ్ల పింఛన్లను రూ. 2,000కు పెంచారు. పెండ్లి చేసుకున్న 10 లక్షల మంది ఆడబిడ్డలకు రూ. లక్ష చొప్పున కట్నం పెట్టారు.

పదేండ్ల కేసీఆర్ పాలనలో కొనసాగిన వికాసానికి మద్దతిచ్చి, రెండేండ్ల రేవంత్ పాలనా విధ్వంసానికి చరమగీతం పాడాలె.

మిగతా 2లో

## వారి వ్యూహం.. ఓట్ల కొనుగోళ్లే





- సీఎం రేవంత్, కేటీఆర్ ఇప్పుడు అదే పనిలో ఉన్నారు
- జూబ్లీహిల్స్ కాస్మోపాలిటన్ నియోజకవర్గం
- అక్కడ 'సెంటిమెంట్' కుదరదు.. బీఆర్ఎసది పగటి కలే
- రేవంత్‌రెడ్డి చేరే పార్టీల్లో ఇక మజ్లిస్ మాత్రమే మిగిలింది
- జూబ్లీహిల్స్‌లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం

# కళత్తూరు బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**కే.వి.బీ.పురం, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

తిరుపతి జిల్లాలోని సత్యే వేడు నియోజకవర్గంలోని కె.వి.బి పురం మండలం పాతకాలంలో వున్న రాయల చెరువుకు గండి పడి సర్వం కోల్పోయిన బాధితులను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు శనివారం పరామర్శించారు. అలాగే ప్రభుత్వం తరుపున సహాయం అందించెందుకు కృషి చేస్తామని బాదితులకు హామీ ఇచ్చారు. రాయలు చెరువుకు గండి పడటం పాతపాలెం, కళత్తూరు ఎస్సీ కాలనీ పాత పాల్యేం అరుంధతి వాడ లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యారని, పశువులు గొర్రెలు గేదలు మేకలు మూగజీవాలు కోల్పోయారని పెట్టుకున్న పంట వందల ఎకరాలలో పంట కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించేలా చూస్తామన్నారు. అదే విధంగా 2000 కుటుంబాలు వీధిదనపడ్డారని వారికి సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రమాదానికి గురి అయిన ప్రజలకు, మూగజీవాలకు ప్రభుత్వం సహాయ అందించేలా కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవిబిపురం మాజీ ఎంపిపి సుబ్రహ్మణ్యం,టిడిపి నాయకులు జయరామి రెడ్డి, సుదర్శన్ నాయుడు, రమేష్,
సురేష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా ఎస్.సి.వి దిలీప్ జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్వీవి నాయుడు కుమారుడు అయిన ఎస్.సి.వి దిలీప్ కు ఎస్సీవి యూత్ ఆధ్వర్యంలో వారి నివాసంలో, కేక్ కట్ చేసి, గజమాలను సత్కరించి, ఎస్ సి వి అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా ఎస్సీ వి దిలీప్ వారి తల్లిదండ్రుల దగ్గర ఆశీర్వాదం తీసుకొని, అనంతరం జన్మదినవేడుకలు పాల్గొని, ఎస్ సి వి అభిమానులు వారి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం ఎస్సీవి అభిమానులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ వి యూత్ మాట్లాడుతూ మా పెద్దాయన కుమారుడు టిడిపియంగ్ డైనమిక్ లీడర్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐరోగ్యాలతో సుఖ సంతోషాలుగా ఉండాలని, ఎస్సీవి అభిమానులు, దీవించారు. అదేవిధంగా మా యువ నాయకుడు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారి ఆశీస్సులతో ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ వి కిరణ్, సత్రవాడ ప్రవీణ్, భాస్కర్ నాయుడు, హరి నాయుడు,సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు,అంజూరు సుధాకర్,నారాయణ యాదవ్, సుదర్శన్ నాయుడు, అంజూరు రఘురాం, మద్దినేని మురళి నాయుడు, ఢిల్లీ ప్రతాప్, వినయ్, రాజనాయుడు,మధు నాయుడు, చందు, కయ్యూరి శివ, పసల సురేష్,ఎస్సీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ను ఆత్మీయంగా ఆహ్వానించిన శ్రీకాళహస్తి చైర్మన్ సాయి ప్రసాద్





**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు అయిన పవన్ కళ్యాణ్ తిరుపతి విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి నూతన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్, పవన్ కళ్యాణ్ కి శ్రీకాళహస్తి ప్రాంతీయ అభివృద్ధి, దేవస్థానాల ఆధునీకరణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరారు. పవన్ కళ్యాణ్ గారు చైర్మన్ సాయి ప్రసాద్ గారి వివరాలు శ్రద్ధగా విని, అవసరమైనచోట సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# బంగారు నగల దొంగలు అరెస్ట్

**- 80 గ్రాముల బంగారు నగలు స్వాధీనం**





**గాయత్రి వార్తలు:**

బంగారపు నగలు ను దొంగతనం చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు కందుకూరు డి.ఎస్.పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం తెలిపారు స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఉలవపాడు వడ్డెర పాలెం ఒకటవ లైను లో నివాసం ఉంటున్న పాకల అరుణ ఇంటిలో బంగారు ఆభరణాలు దొంగలించారని బాధితురాలు 2025 మార్చి రెండో తేదీ ఉలవపాడు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని దర్యాప్తులో భాగంగా ఇద్దరిని ఉలవపాడు మండలం రాజుపాలెం జంక్షన్ వద్ద ఉలవపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలోనే అతనిది పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుకున్న నిందితుల వద్ద ఆరు లక్షల రూపాయల విలువ కలిగిన 80 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసును చేదించడంలో కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష, నెల్లూరు సిసిఎస్ సీఐ బి అశోక్ కుమార్, ఉలవపాడు ఎస్ఐ కే అంకమ్మ, సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉలవపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక టీం గా ఏర్పాటు ఎంతో చాకచక్యంగా నిందితులను పట్టుకొని కేసును ఛేదించినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఐపీఎస్ కేసును ఛేదించిన సిఐ అన్వర్ భాష టీం ను అభినందించనట్లు ఆయన తెలిపారు. కేసులో ప్రతిభ చూపించిన ప్రతి ఒక్కరికి రివార్డును అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరిచి డిమాండ్ పంపించడం జరుగుతుందన్నారు. మీడియా సమావేశంలో కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష, ఉలవపాడు ఎస్సై కే అంకమ్మ, ఉలవపాడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**గాయత్రి వార్తలు:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపు కనిగిరి మండల వైయస్ఆర్ సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో ఉస్తుమవారిపల్లి అడ్డరోడ్ గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సంతకాలు సేకరించిన పంచాయతీ నాయకులు కనిగిరి మండలం రైతు అధ్యక్షులు ముల్లంగి శ్రీహరిరెడ్డి ఇండ్ల ధనమ్మ ఉస్తుమూరి గోపాల్ రెడ్డిపాలంరెడ్డి బాలమాలకొండ రెడ్డి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ పిల్లి లక్ష్మి నారాయణ రెడ్డి గజ్జల కోటిరెడ్డి గంగసాని రామసుబ్బారెడి కనిగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి,అచ్చ ల వెంకటస్వామి రెడ్డి మిట్ట రమేష్,బారెడ్డి పెద్ద సుబ్బారెడ్డి మడతల వెంకటేష్ రెడ్డి వాకుమాల నారాయణ వాకుమల దానయ్య కోటంశెట్టి మోహన్ రావు తవటం నాగిరెడ్డి సొంగ చిరంజీవి కాకర్ల చంద్ర మద్యరాల చిన్న నారాయణ బుచ్చేపల్లి అంకిరెడ్డి మల్లెల యాకోబు పుబ్బరాజు పెదయ్య పుబ్బరాజు బాలయ్య అట్లా చిన్న మాలకొండయ్య గంగసాని పూలయ్య దుద్దు చిన్న కొండయ్య యారాగుడి చినయ్య దార సిదయ్య సొంగ హనామంతు తిరుమలగిరి రామారావు పాల్గొన్నారు హైజాక్ ముంగర ఆదాముకోపర్తి నారాయణ రెడ్డి కోపర్తి చిన్న నాగిరెడ్డి కోలనేది పూలయ్య పాల్గొన్నారు

# 10 కేజీల గంజాయి స్వాధీనం ఒక వ్యక్తి అరెస్ట్



**గాయత్రి వార్తలు:**

అక్రమంగా తరలిస్తున్న 10 కేజీల గంజాయి స్వాధీన పరుచుకుని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం సిఐ రేవతమ్మ తెలిపారు. సంఘటనకు సంబంధించి సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ పర్యవేక్షణలో, గొలుగొండ ఎస్సై రామారావు ఖచ్చితమైన సమాచారంపై చర్యలు చేపట్టారు. గొలుగొండ మండలం, చిన్నయ్యపాలెం గ్రామం శివారు కేడీపేట వైపు నుండి ఒక నంబరు లేని బైక్‌పై వస్తున్న వ్యక్తిని పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ఆ వ్యక్తి వద్ద 10 కేజీల గంజాయి, ఒక హెూండా షైన్ బైక్, ఒక వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర సోలాపూర్ జిల్లాకు చెందిన భౌరావ్ గోరె (26) అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి, సోలాపూర్ ప్రాంతంలో ప్యాకెట్లు రూపంలో ఎక్కువ ధరకు విక్రయించేవాడు. శనివారం అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసినా, విక్రయించినా లేదా రవాణా చేసినా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయనీ. అటువంటి వ్యక్తులపై పీడీ చట్టం అమలు చేయబడుతుందన్నారు.
1

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయఆదాయం 11,85,755



**గాయత్రి వార్తలు:**

వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో వెలసిఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు 11,85,751రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్. చంద్ర శేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ10,700రూ,కుంకుమార్చన ద్వారా రూ18,320లు , తలనీలాలద్వారా రూ43,450 లు,వాహన పూజలద్వారా రూ. 3,580లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 4,03,700లు , స్థల పురాణం ద్వారా రూ. 280లు,రూముఅద్దెలు ద్వారా రూ. 35,990లు , కవర్లు ద్వారా రూ. 9,250లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,16,845లు,అన్న ప్రసాదముద్వారా రూ 4,39,120రూపాయలు, ఇతర విరాళాలు2,516రూ, వివాహముల ద్వారా 2,000రూపాయలు మొత్తం 11,85,751రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న చిత్తూరు కలెక్టర్ కి వ్యతిరేకంగా ధర్నా

**- ఏపీయూడబ్ల్యూజే**




**తిరుపతి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

విలేకరులపై దురుసుగా మాట్లాడిన చిత్తూరు కలెక్టర్ వైఖరికి వ్యతిరేకంగా తిరుపతిలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం ప్రసాద్, వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలు, ఐజయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రాజేంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి చంద్రబాబు, సహాయ కార్యదర్శులు శీను బాబు, కోటేశ్వర బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, బాలయ్య, విశాలాంధ్ర తిరుపతి ఎడిషన్ మేనేజర్ సుబ్బరాయుడు, చిత్తూరు జిల్లా కోశాధికారి వాలీశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎల్ ఎస్ ఖాన్, ఉదయ్, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.
7

# ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా

**- నేషనల్ హైవే అధికారులపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహంలి**
**- రోడ్డు భద్రతా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీత**
**- 9 నెలల్లో 27 మంది చనిపోయినా స్పందించరా**
**- డిఆర్సీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**



**గాయత్రి వార్తలు:** డిఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరాయకొండ నుంచి కందుకూరు మీదుగా వెళ్లే 167బి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు కనీస జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జరిగిన డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు ఎన్.ఎండి ఫరూక్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు శ్రీ బీదా మస్తాన్ రావుమరియు జిల్లా శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. కందుకూరు నియోజవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ఆయన ప్రస్తావించారు. 167 బి జాతీయ రహదారి ఏర్పాటైన తర్వాత గడచిన తొమ్మిది నెలల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మలుపులు, జంక్షన్ల వద్ద కనీస రోడ్డు భద్రతాచర్యలు తీసుకోకపోవడం వల్లే అంతమంది మృత్యువాత పడ్డారని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ప్రమాదాల నివారణకు అక్కడక్కడా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేయించామని చెప్పారు. జాతీయ రహదారి మరీ ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు.

ఇదే జాతీయ రహదారి నుంచి సిటిఆర్ఐ మీదుగా కందుకూరు పట్టణంలోకి వచ్చే రోడ్డును డబుల్ రోడ్డు గా విస్తరించేందుకు 8 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలోని మత్స్యకార గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావుసమావేశంలో గట్టిగా ప్రస్తావించారు . గతంలో మత్స్యకారులు అటవీ భూముల్లో కాలనీలు ఏర్పాటు చేసుకున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా ప్రస్తుతం అవే కాలనీల్లో కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. అయితే స్థానిక రెవిన్యూ అధికారులు ఎన్ఓసి ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదని, దానివల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సదరు కాలనీలో ఇల్లు కట్టుకుపోయే వారికి ఎన్ఓసి ఇచ్చేలా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యే నాగేశ్వరావువిజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ అధికారుల పనితీరు సరిగా లేదని, పనుల కోసం ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ ద్వారా సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీటిని రాళ్లపాడు రిజర్వాయర్ కు తీసుకువచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతో సహకరించారని ఎమ్మెల్యే అన్నారు. కందుకూరు రైతుల తరఫున ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరద బాధితులకు అండగా అరుంధతి ఫౌండేషన్ సేవా కార్యక్రమం





**గాయత్రి వార్తలు:** తిరుపతి జిల్లా, కేవీబీ పురం మండలం పాతపాలెం గ్రామంలోని అరుంధతి వాడలో శనివారం అరుంధతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, కూరగాయలు, దుప్పట్లు, కందిపప్పు, నూనె వంటి నిత్యావసర సరుకులతో పాటు పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొణిదల వేణు (అసిస్టెంట్ మేనేజర్, తిరుపతి ఆర్టీసీ డిపో), డాక్టర్ మర్దాల రవిబాబు (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్వీ యూనివర్సిటీ), శ్రీ యాసరపు వెంకటేష్ (రెస్పాండెంట్, వి ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, తిరుపతి), మాదాసి ప్రసాద్ గారు (అరుంధతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు) యాసరపు చిరంజీవి గారు (రైస్ మర్చంట్), పరశురాం (బీఎస్పీ లీడర్, సత్యవేడు నియోజకవర్గం), బాలచంద్ర (ప్రెస్ రిపోర్టర్) తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు అరుంధతి ఫౌండేషన్ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# లోన్ రికవరీ ఏజెంట్లు ఆర్బిఐ నిబంధనలను తప్పకుండా పాటించాలి





**గాయత్రి వార్తలు:** లోన్ రికవరీ, ఏ ఈ పి ఎస్, సిఎస్సి ఏజెంట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు, కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని ఏజెంట్లకు పాటించాల్సిన నియమాలు నివారించాల్సిన పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రికవరీ, ఏఈపిఎస్, సిఎస్సి ఏజెంట్లు విధి నిర్వాహణలో ఆర్బిఐ మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలి, వాటిని ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రుణ వసూళ్ల సమయంలో ఖాతాదారులను భౌతికంగా లేదా మౌఖికంగా బెదిరించడం, వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. రుణ గ్రాహకులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వసూళ్లు చేసే సమయంలో వృత్తి నైపుణ్యంతో, సమయ పరిమితుల్లో (ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే) వ్యవహరించాలని సూచించారు.అలాగే ఆర్బిఐ నిబంధనల ప్రకారం శిక్షణ పొందిన రికవరీ ఏజెంట్లు మాత్రమే వసూళ్ల ప్రక్రియలో పాల్గొనాలని, ఎవరికైనా వేధింపులు లేదా బెదిరింపులు జరిగినట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రికవరీ ఏజెంట్లను ప్రజల పట్ల మర్యాద, నైతిక విలువలు పాటించేలా వ్యవహరించాలని సూచించారు. ఏ ఈ పి ఎస్, సిఎస్సి,పోస్ట్ ఆఫీస్ ఏఈపిఎస్ లకు పలు సూచనలు ఓటిపి, పాస్వర్డ్ లేదా ఫింగర్ ప్రింట్ వివరాలను ఎప్పుడూ ఇతరులతో పంచుకోకండి. అధికారిక పోర్టల్ ద్వారానే లాగిన్ అవ్వండి. ఫేక్ లింక్లలో వివరాలు ఇవ్వకండి.ఫేక్ కాల్స్, ఎస్ఎంఎస్ లు, కేవైసీ లింక్లను నమ్మకండి. ట్రాన్సాక్షన్ ' సక్సెస్ అయిన తర్వాతనే కస్టమర్ కు డబ్బు ఇవ్వండి.ఆధార్ సమాచారం .నెట్, ఇతర ప్రవేట్ వ్యక్తులకు అమ్మటం, ఇవ్వటం చేయకూదన్నారు. అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావలి, పామూరు సీఐ శ్రీనివాసరావు, కొండేపి సీఐ సోమశేఖర్, సబ్ డివిజన్ ఎస్సైలు, రికవరీ ఏజెంట్లు పాల్గొన్నారు.

# అటవీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**- పవన్ కళ్యాణ్ సమీక్షలో పలు అభ్యర్థనలు**



**గాయత్రి వార్తలు:** తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అటవీ శాఖ సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గ పరిధిలో అటవీ శాఖకు సంబంధించిన పలు ముఖ్యమైన అభ్యర్థనలు సమర్పించారు.సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక అటవీ ప్రాంతాల సంరక్షణతోపాటు పచ్చదనం విస్తరణకు తగిన నిధులు కేటాయించాలని, అలాగే అటవీ సిబ్బంది కొరతను తీర్చాలని మంత్రి గారిని కోరారు. మంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనలను సానుకూలంగా స్వీకరించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అటవీ అధికారులు, సంబంధిత శాఖా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి సంజీవిని సీఎం సహాయ నిధి మంత్రి డోల





**గాయత్రి వార్తలు:** రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో 77 మంది లబ్ధిదారులకు రూ.53.71 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు.కొండపి నియోజకవర్గ పరిధిలో 77 మందికి 53 లక్షల 71 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1002 మంది లబ్దిదారులకు 8 కోట్ల 59 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఒక్క కొండపి నియోజక వర్గానికే ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేశారంటే ముఖ్యమంత్రికి పేద ప్రజల పట్ల ఉన్న చిత్త శుద్ధి, అంకిత భావంకు నిదర్శమన్నారు ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద ప్రతి నెలా 1న పేద ప్రజలకు పింఛన్లు అందచేయడం జరుగుచున్నదన్నారు. దీపం పథకం 2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ సుమారు 2700 రూపాయల ఆర్థిక లబ్ధి చేకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లి కి వందనం పథకం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయంను అందచేయడంజరుగుచున్నదన్నారు. మత్స్యకార సేవలో ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు వంతున, అలాగే ఆటో డ్రైవర్ల సేవలో ద్వారా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

5

# కలత్తూరు వరద గ్రామానికి అంజూరు శ్రీనివాసులు చేయూత





**గాయత్రి వార్తలు:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిమునిగాయి కలత్తూరు హరిజనవాడ గ్రామ ప్రజలకు తాడిపత్రి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతులు మీదుగా దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామంలో చెరువు తెగిపోయి గ్రామం మొత్తం కూడా మునిగిపోయిన పరిస్థితి ముఖ్యంగా హరిజనవాడ కు చాలా తీవ్రమైనటువంటి నష్టం జరిగింది, పశువులు కొట్టుకొని వెళ్లిపోయాయి, ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లిపోవడం వల్ల ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మొత్తం కూడా పనికిరాకుండా అయిపోయాయి , ట్రాక్టర్లు, స్కూటర్లు, విద్యుత్ స్తంభాలు,ఎద్దుల బండిలతో సహా నీటి ప్రవాహంలో కొట్టుకొని వెళ్ళిపోయాయి , ఈ సమయంలో అక్కడ ప్రజలకు కోసం దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరి శెట్టి సంతన్ కుమార్, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, డేవిడ్, తేజు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ తగిలి వ్యక్తికి గాయాలు



**గాయత్రి వార్తలు:** టిప్పర్ తగిలి వ్యక్తికి గాయాలు యిన సంఘటన లింగారెడ్డిపల్లి సమీపంలో చోటు చేసుకున్నది. కనిగిరి మండలం చీర్లదిన్నె గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ 75సం. టీ వి ఎస్ బైక్ డ్రైవింగ్ చేయుచు చీర్లదిన్నె నుండి కనిగిరి వచ్చు చున్నాడు. కనిగిరి నుండి వస్తున్న టిప్పర్ లింగారెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద బైక్ ను డీ కొట్టింది. డ్రైవింగ్ చేయుచున్న మస్తాన్ కింద పడి గాయాలు అయి ఆపస్మా రక స్థితిలో వున్నాడు. అక్కడ స్థానికుల సహాయం తో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. తృటిలో ప్రమాదం తప్పి గాయాలతో మస్తాన్ చికిత్స పొందు తున్నాడు.